క్లుప్తంగా

ఉప సర్పంచ్‌కు అభినందన


ఉప సర్పంచ్‌కు మిఠాయి తినిపిస్తున్న ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర

సాలూరు: పాచిపెంట మండలం మాతుమూరు ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన వైఎస్సార్‌సీపీ మద్దతుదారురాలు దళాయి గంగమ్మను ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖమంత్రి పీడిక రాజన్నదొర అభినందించారు. ఉప ముఖ్యమంత్రిని పట్టణంలో ఆయన గృహంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజలకు సేవ చేయాలని తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొట్టాపు ముత్యాలునాయుడు తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి సాయం

బలిజిపేట: పెదపెంకి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి గ్రామస్తులు రూ.5వేలు వితరణగా అందించారు. సేవా ఫౌండేషన్ సభ్యుడు సంజీవనాయుడు ఆధ్వర్యంలో గ్రామంలో విరాళాలు సేకరించి నిరుపేద కుటుంబానికి రిటైర్డ్ ఉపాధ్యాయుడు కె.అప్పారావు చేతుల మీదుగా బుధవారంఅందించారు. నిరుపేదలకు ఇటువంటి సేవలను అందిస్తున్న సంజీవనాయుడును గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో బి.జగం, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గోముఖి రెగ్యులేటర్ ద్వారా నీరు విడుదల


వీఆర్‌ఎస్ ప్రాజెక్ట్‌లో నీటి గలగలలు

మక్కువ: వెంగళరాయసాగర్ ప్రాజెక్ట్ గోముఖి రెగ్యులేటర్ ద్వారా గోముఖి నదిలోకి 600క్యూసెక్కుల నీటిని విడిచిపెట్టినట్లు వీఆర్‌ఎస్ ఏఈ ప్రశాంత్ తెలిపారు. గత రెండు రోజులుగా వర్షాలు కురవడంతో, గోముఖి, సువర్ణముఖి నదుల ద్వారా, వీఆర్‌ఎస్ ప్రాజెక్ట్‌లోకి ఇన్‌ఫ్లో చేరడంతో ముందుస్తు చర్యల్లో భాగంగా బుధవారం ఉదయం 300 క్యూసెక్కుల నీటిని గోముఖి నదిలోకి విడిచిపెట్టగా, సాయంత్రం మరో 300 క్యూసెక్కుల నీటిని విడిచిపెట్టినట్లు ఆయన తెలిపారు.

వేడుకగా స్వామివారి కల్యాణం


స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

పార్వతీపురం: పట్టణంలోని రాయఘడ రహదారి పరిధిలో వున్న శ్రీఆంజనేయ, శ్రీవేంకటేశ్వరస్వామి, గోదా రంగనాథ ఆలయంలో బుధవారం వేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్లకు కల్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. పవిత్ర శ్రావణమాసం కావడంతో తొలుత శ్రీ ఆంజనేయస్వామివారికి తమలపాకులతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి పద్మావతి అమ్మవార్లకు అర్చకులు కుమారభట్టర్ గోపినాథాచార్యులు వివిధ గ్రామాల నుండి వచ్చిన దంపతులచే అత్యంత వైభవంగా కల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు ప్రసాదాలను, శేషవస్త్రాలను అందించడంతో పాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఎంటీఎస్ విధానం అమలు చేయాలి

పార్వతీపురం: కెజీబీవీలలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ఎంటీఎస్ విధానం అమలు చేయాలని జేసీసీ నాయకుడు బివి.రమణ కోరారు. బుధవారం సుందరయ్య భవనంలో ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పని చేస్తున్న కేజీబీవీ సిబ్బంది, సీఆర్‌పీలకు ఉద్యోగ భద్రతను కల్పిస్తూ, మినిమం టైం స్కేల్‌ను అమలు చేయాలన్నారు.

నేడు సచివాలయ భవనం ప్రారంభం

వంగర: మండల పరిధిలోని అరసాడలో రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ గురువారం ప్రారంభిస్తారని ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే రూ. 2.47 కోట్లతో నిర్మించనున్న పీహెచ్‌సీ నూతన భవనానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.

'గడప గడప'లో అపూర్వ ఆదరణ


ఎస్.పెద్దవలసలో పర్యటిస్తున్న డిప్యూటీ సీఎం రాజన్నదొర

మక్కువ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి గిరిజన తండాలో జనం నీరాజనం పట్టారు. ఉప ముఖ్యమంత్రి రాజన్నదొరకు అపూర్వ స్వాగతం పలికారు. మండలంలోని ఎస్.పెద్దవలస పంచాయతీ వీరాడవలస, శీబిల్లి, పాతకామునివలస, ఎస్.పెద్దవలస గ్రామాల్లో ఎంపీడీఓ సీహెచ్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరకు గిరిజన మహిళలు ఘన స్వాగతం పలికారు. మధ్యాహ్నం వరకు ఎండ వేడిమితో గడప గడపకు వెళ్లి ఉప ముఖ్యమంత్రి సాయంత్రం నుంచి జోరువానలో తడుస్తూ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతీ గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకున్నారు. అర్హులై ఉండి పథకాలు అందని వారి వివరాలు తెలుసుకుని వెంటనే అధికారులతో చర్చించారు. తక్షణమే అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీ, తహసీల్దార్లకు ఆదేశించారు. గ్రామంలో ఇళ్లు మంజూరు చేయాలని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్లు నిర్మించాలని, భూ సమస్యలు పరిష్కరించాలని పలువురు ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి టీడీపీ నాయకులు ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అటువంటి ప్రచారాలు మానుకోకపోతే తగిన బుద్ధి ప్రజలే చెబుతారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పూడి రవణమ్మ, జెడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మావుడి రంగునాయుడు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పూడి దాలినాయుడు, పెంట సంజీవునాయుడు, పూడి శ్రీనివాసరావు, పూడి తిరుపతిరావు, అధికారులు, తేలు శ్రీరాములునాయుడు, రెడ్డి కృష్ణంనాయుడు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతే ప్రభుత్వ ధ్యేయం


వార్డులో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జోగారావు

• ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం టౌన్: పట్టణ పరిశుభ్రతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. పట్టణంలోని 3వ వార్డు వివేకానంద కాలనీలో నా అడుగు మీ కోసం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. పురపాలక సంఘం ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి వార్డును సందర్శించారు. వీధి వీధినా తిరిగి ప్రజలందరినీ కలుసుకుని వార్డులో మంచి నీరు బాగా వస్తుందా, కాలువలు శుభ్రంగా ఉన్నాయా, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ అర్హులందరికీ సకాలంలో అందుతున్నాయా, ఇవి కాకుండా ఇంకా వార్డులో, ప్రజలకు వ్యక్తిగతంగా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వార్డులో తాను స్వయంగా పరిశీలించిన చోట అపరిశుభ్రంగా ఉన్నది అని అనిపిస్తే అత్యవసరంగా శుభ్రం చేయించమని శానిటరీ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ, వార్డు ప్రజల కోరిక మేరకు అవసరం ఉన్న చోట కాలువలు, సీసీ రోడ్లు, కల్వర్టు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. గడప గడపకు మన ప్రభుత్వం నిధులు ద్వారా చేపట్టేందుకు అంచనాలు రూపొందించి త్వరలో నిర్మాణ పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసి, పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి.గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, స్థానిక కౌన్సిలర్లు సువ్వాడ లావణ్య, కొరాడ శ్రీనివాసరావు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, స్థానిక నాయకులు ఎస్.చంద్ర, బి.భాస్కరరావు, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు ఎన్.సుధీర్ కుమార్, బి.ఆనంద్, అర్.చిన్నంనాయుడు, ఆర్.బంగారి నాయుడు, వి.నేతాజీ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు రెడ్డి రవికుమార్, ఎస్.ప్రకాష్, చిట్టి, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


రామా కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

సాలూరు: పట్టణం, మండలంలో కృష్ణాష్టమి వేడుకలను ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు కృష్ణ, గోపికమ్మల వేషాలు వేయడంతో వార్డుల్లో, పల్లెలో హడావుడి నెలకొంది. అంగన్‌వాడీల వద్ద చిన్నారులు కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. ఉట్టి కొట్టడంతో సందడి నెలకొంది.

జీతాల సమస్యను పరిష్కరించాలి

పార్వతీపురం: జిల్లాలో పని చేస్తున్న ఎంఈఓ-2 లకు జీతాలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సింహాచలం కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జీతాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ విశాఖపట్నం ఆర్‌జేడీ ఎం.జ్యోతికి వినతిపత్రాన్ని అందించడం జరిగిందన్నారు. దీనిపై ఆర్జేడీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

ఉద్యాన పంటలను ఈ క్రాప్ చేయించుకోవాలి


మాట్లాడుతున్న ఉద్యాన శాఖ జిల్లా అధికారి సత్యనారాయణరెడ్డి

సీతానగరం: రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటలను వరి పంటలతో పాటు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకొని ప్రభుత్వం సమకూర్చిన బహుళ ప్రయోజనాలు పొందాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని బగ్గందొరవలస మలేషియా నుండి సీడ్ తెచ్చి పెంపకం చేస్తున్న శ్రీనివాసా పామాయిల్ నర్సరీని ఆయన బుధవారం సందర్శించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రైతు భరోసా కేంద్రాల్లో ఏఓ ఎస్.అవినాష్, మండల ఉద్యాన శాఖ అధికారిణి ప్రత్యూష పర్యవేక్షణలో రైతులకు సేవలందిస్తున్న వ్యవసాయ సహాయకులు పంటలను పరిశీలించి ఈ క్రాప్ బుకింగ్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంటలు విక్రయించాలన్నా, ఏ కారణం చేతనైనా పంట నష్టం వాటిల్లినా ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించి ఆదుకుంటుందని, వ్యవసాయ ఉత్పత్తులు విక్రయ సమయంలో ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు.

రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు


పెదబోగిలిలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపీటీసీ గౌరీ, సింహాచలం

సీతానగరం: మండలంలోని పెదబోగిలి ఎస్సీ, బీసీ వీధుల్లో సామాజిక పరమైన అభివృద్ధి పనులు చేపట్టడానికి ఎంపీటీసీ ఎస్.గౌరీ, పార్టీ సీనియర్ నాయకుడు ఇజ్జాడ సింహాచలం బుధవారం భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెదబోగిలి మేజరు పంచాయతీలో ఉన్న గ్రామాల్లో దశల వారీగా అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భూమిపూజ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ ప్రతినిధి బి.శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు మామిడి బాబ్జీ మాట్లాడుతూ గ్రామంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో అధికారులతో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, సీసీరోడ్లు లేక అవస్థలు పడుతున్నామని విన్నవించారని అన్నారు. ఈ నేపథ్యంలో జగనన్న ప్రభుత్వం గ్రామంలో అభివృద్ధి పనులకు రూ.20 లక్షలు మంజూరు చేసిందన్నారు. దీంతో బీసీ, ఎస్సీ వీధుల్లో కాలువలు, సీసీ రోడ్లు నిర్మాణం పనులకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడుబి చిట్టిరాజు, సర్పంచ్ ప్రతినిధి జె.గరికయ్య, కాంట్రాక్టర్ రెడ్డి తవిటినాయుడు, పీఏసీఎస్ చైర్మన్ కుర్మారావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అగ్నిప్రమాదాల నివారణపై వివరిస్తున్న అగ్నిమాపక అధికారి

సాలూరు: అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించుకోవాలని అగ్నిమాపక అధికారి సుధాకర్‌రావు అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణపై పట్టణంలో ఫిలడెల్ఫియా ఆస్పత్రి వద్ద బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రుల్లో ల్యాబ్‌లు, ఆపరేషన్ థియేటర్ల వద్ద ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్స్ తదితర కారణాలతో అగ్నిప్రమాదాలు ఏ విధంగా సంభవిస్తాయి, వాటిని ఎలా నివారించాన్న అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంపొందించారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది సింహాచలం, సీతంనాయుడు, నాగరాజు, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పక్కా కార్యాచరణతో టీకాలు : డీఐఓ


టీకా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఐఓ డా.జగన్‌మోహన్‌రావు

పార్వతీపురం టౌన్: వ్యాధినిరోధక టీకా కార్యక్రమం నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక తప్పనిసరి అని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డీఐఓ) డాక్టర్ టి.జగన్‌మోహన్‌రావు సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని కోరి, కవిటిభద్ర గ్రామాలను బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి టీకా నిర్వహణను పరిశీలించారు. ముందస్తుగా వేసిన కార్యచరణ ప్రణాళిక ప్రకారం టీకా నిర్వహణ జరుగుతుందా, ఎంతమంది పిల్లలకు వేయడం జరుగుతుంది, ఏఏ టీకాలు వేస్తున్నారు.. అంశాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. టీకా తేదీలను ముందుగా తెలియజేస్తున్నారా అని తల్లిదండ్రులను అడిగారు. పిల్లల ఆరోగ్యాన్ని పరిశీలించి, వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. టీకా నిర్వహణను యూవిన్ పోర్టల్‌లో ఆన్‌లైన్ చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ ఈ నెల 11తేదీ నుండి 16 వరకు మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమం జరుగుతుందని, ఇప్పటి వరకు షెడ్యూలు ప్రకారం ఏవైనా కారణాల చేత టీకా వేయబడని ఐదేళ్లలోపు పిల్లలు ఉంటే గుర్తించి మిషన్ ఇంద్ర ధనుష్‌లో టీకా వేయాలన్నారు. అందుకు ముందుగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. చిన్నారులకు వేస్తున్న ప్రతీ టీకా ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జయగౌడ్, ఎస్.జయ, వైద్య సిబ్బంది సరోజిని, కృష్ణారావు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

మండల అభివృద్ధే లక్ష్యం


మాట్లాడుతున్న ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు

రామభద్రపురం: మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రమామణి, తహసీల్దార్ రాజారావు, హౌసింగ్ ఏఈ సింహాచలంనాయుడుతో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రజా సమస్యలు శాశ్వత పరిష్కారానికి మనమంతా సమన్వయంతో పనిచేద్దామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ మంజూరు కావాలంటే కుటుంబంలో లేదా గ్రామాల్లో ఎవరైనా మృతి చెందితే తప్ప కొత్త పింఛన్లు మంజూరు అయ్యేవి కాదన్నారు. ఫలితంగా అన్ని అర్హతలు ఉన్నప్పటికీ పింఛన్లు కోసం నెలల తరబడి ఎదురుచూసే దుస్థితి ఉండేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అర్హుల ఇంటి వద్దకే నూతన పింఛన్లు పంపిణీ చేయడంతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా హౌసింగ్ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెల్లాన ప్రసాదరావు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలు రిజిస్టర్లు అప్‌డేట్ చేయాలి

బొబ్బిలి: ఎన్నికల కమిషన్ ఆదేశాలను అనుసరించి బూత్‌లెవెల్ అధికారులంతా తమ రిజిస్టర్లను అప్‌డేట్ చేస్తూ ఉండాలని ఓటరు జాబితా సవరణ పర్యవేక్షకులు చుక్క శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పిరిడిలో బీఎల్‌ఓలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలకు పలు సూచనలు చేశారు. రిపీటెడ్, మల్టిపుల్ ఓటర్ల వివరాలను పరిశీలించాలని, ఓట్ల తొలగింపులో పారదర్శకత పాటించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

రాజాం - పాలకొండ రోడ్డుకు మహర్దశ

రేగిడి: రాజాం నుంచి పాలకొండకు వెళ్లే ప్రధాన రహదారికి మహర్దశ పట్టనుంది. మండలంలోని చిన్నయ్యపేట జంక్షన్ నుంచి రాజాం జీఎంఆర్ ఐటీ వరకు కొత్త రోడ్డు నిర్మించనున్నారు. ఇందుకోసం రూ. 9 కోట్లు ఆర్‌అండ్‌బీ నిధులు మంజూరైనట్లు ఆర్‌అండ్‌బీ ఏఈ నాగభూషణరావు తెలిపారు. ఈనెల 8న ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ చేతులమీదుగా పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో ఇటు విజయనగరం నుంచి అటు పార్వతీపురం మన్యం జిల్లాకు సౌకర్యవంతంగా రాకపోకలు సాగించవచ్చన్నారు.

సచివాలయాలు, ఆర్‌బీకేలతో మేలు


రైతుభరోసా కేంద్రం శిలాఫలకం ఆవిష్కరిస్తున్న డిప్యూటీసీఎం రాజన్నదొర

మక్కువ: ప్రభుత్వం గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. మండలంలోని ఎస్.పెద్దవలస గ్రామంలో బుధవారం గ్రామ సచివాలయాన్ని, రైతుభరోసా కేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.కోట్లతో పంచాయతీల్లో సచివాలయాలు, ఆర్‌బీకేలను నూతనంగా ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. పంచాయతీల్లో సచివాలయాలు, ఆర్‌బీకేలు ఏర్పాటు చేయడంతో ప్రజలు, రైతులు తమ తమ పనులపై మండల కేంద్రంలో ఉండే, కార్యాలయాలకు ప్రయాసపడి వెళ్లే కష్టం తగ్గిందన్నారు. నేరుగా పంచాయతీ పరిధిలో ప్రజలు, రైతుల సమస్యలను సచివాలయ ఉద్యోగులు పరిష్కరించడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థ మన రాష్ట్రంలో నడుస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పూడి రవణమ్మ, జెడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మావుడి రంగునాయుడు, ఎంపీడీఓ, తహసీల్దార్ సూర్యనారాయణలు, ఏఓ శ్రీనివాసరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

గిరిజన ద్రోహి దారునాయక్

• టీఎస్ఎఫ్, టీపీఎస్ నాయకులు


మాట్లాడుతున్న నాయకులు

సాలూరు: గిరిజన ద్రోహి టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు దారునాయక్ అని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు కె.అక్కులప్ప నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, టీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు విష్ణునాయక్ ధ్వజమెత్తారు. పట్టణంలో స్థానిక విలేకరులతో వారు బుధవారం మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అవినీతికి పాల్పడ్డారంటూ దారునాయక్ ఇటీవల చేసిన ఆరోపణలను వారు ఖండించారు. నిజాయితీకి మారుపేరుగా, గిరిజనులకు ఆరాధ్య దైవంగా ఎదిగిన రాజన్నదొరపై నిరాధార ఆరోపణలు చేసిన దారునాయక్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గిరిజన అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా ముందుకు తీసుకుపోవడంలో కీలక పాత్ర పోషిస్తున్న రాజన్నదొరను నైతికంగా దెబ్బతీయాలనే కుట్ర పూరితమైన ఆలోచనతోనే టీడీపీ నేతలు ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాల అభివృద్ధి చెందేందుకు అనునిత్యం పరితపిస్తున్న గొప్ప వ్యక్తి రాజన్నదొర అని పేర్కొన్నారు. దారునాయక్ ఎందరో గిరిజనులను మోసం చేశారని ఆరోపించారు. వార్డు సభ్యుడిగా కూడా గెలవలేని దారునాయక్ తన స్థాయిని మరచి ఉప ముఖ్యమంత్రిపై ఆరోపణలు చేయడం సహించబోమని హెచ్చరించారు. తక్షణమే రాజన్నదొరకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. టీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి భగవాన్, టీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేష్‌నాయక్ ఉన్నారు.



PUBLIC NOTICE

IT IS INFORMED TO THE GENERAL PUBLIC THE LANDS IN QUESTION FALL ON SURVEY NOS. 229/1 - 0.26 ACRES, 229/3 - 0.34 ACRES & 229/6 - 0.42 ACRES. (TOTAL EXTENT - 1.02 ACRES). SURVEY NOS. 41/1 (TOTAL EXTENT - 1.25 ACRES). SURVEY NOS. 41/2 (TOTAL EXTENT - 4.68 ACRES). SURVEY NOS. 38 (TOTAL EXTENT - 8.58 ACRES) AT ADDAPUSEELA VILLAGE, PARVATHIPURAM, PARVATHIPURAM MANYAM DISTRICT, ANDHRA PRADESH -535502 IS COVERED BY SECOND APPEALS, S.A. 470/2012 & S.A. 1709/2011 AND PENDING BEFORE HON'BLE HIGH COURT OF ANDHRA PRADESH AT AMRAVATI AND ALSO COVERED BY O.S NO. 13/2000 ON THE FILE OF SENIOR CIVIL JUDGE AT PARVATHIPURAM.

WHILE PENDENCY OF THE ABOVE SAID CASES SOME ARE TRYING TO ALIENATE THE SAID PROPERTY TO THIRD PARTIES BY SUPPRESSION OF FACTS. IN FACT, THE ABOVE SURVEY NO LANDS IN QUESTION BELONGS TO KARRI LAKSHMI NARAYANAMMA.

HENCE THIS PUBLIC NOTICE FOR AVOIDING FURTHER COMPLICATIONS IN THIS MATTER.

Sd/- BSS PRASAD (ADVOCATE)
HNO 6-5-438, PLOT NO 19, PHASE V, SF COLONY, VANASTHALIPURAM, HYDERABAD. CELL: 9848025209.

